యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ "Registered" VSP / 142 / 2018- 2020

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

₹ : 5

RNI APTEL / 2006 / 17980

CHRISTAVANAADU

TELUGU FORTNIGHTLY REGD. NEWS PAPER

PUBLISHED FROM VISAKHAPATNAM

ఎడిటర్ : వై.కనకరాజు

Post Box No. : 2
AdarshNagar(Po)
Visakhapatnam - 530 040
Website : christavanaadu.weebly.com
christavanaadu@gmail.com | christavanadu@gmail.com
christavanaadu1@yahoo.co.in
facebook: christavanaadu
Br Y Kanaka Raju : 7981542666 / 9346960601
Br Y L Raviraju : 9985656511 | Br Y Dhana Raju : 9866113513

సంపుటి : 12 సంచిక : 11 2018 జనవరి 16-31 పేజీలు : 8

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము.

## సత్యవాక్య పోరాటంలో... 12వ, సంవత్సరం.




(గత సంచిక తరువాయి)

**ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; ★**

దేవుడు తన వాక్యము ద్వారా లోకానికి తెలియజేసిన ఆజ్ఞలు, కట్టడలు పాటిస్తే ఈ లోకం సుఖ సంతోషానందాలతో పరలోకమే అయ్యేది. కాని, సాతాను ఉచ్చులోపడి తద్విరుద్ధంగా అనేకులు జీవిస్తూ సమాజానికి పీడగా దాపురిస్తున్నారు. వారిలో కొందరు లోక కంటకులుగాను మారి'పోతున్నారు'. తమ దేహాలను సైతం తునాతునకలు జేసుకుంటున్నారు. అమాయకుల నెందర్నో పొట్టనబెట్టుకుంటున్నారు. సభ్యసమాజంలో నిస్సిగ్గుగా తమ చేష్టలను సమర్థించుకుంటున్నారు. 2లో



ఈ క్షణం ఆనందాన్ని అనుభవించకపోతే తర్వాతి క్షణం ఆనందాన్నిస్తుందని ఎలా అనుకుంటావు?

- పరిపూర్ణానంద



దేవుని వాక్యానికి ఎవరు పై స్థానమిస్తారో.. సమస్యలు వారి కాళ్ల దగ్గర ఉంటాయి.


- రెవ.జ్యోతి రాజు
ఏలూరు



ఒక కోటీశ్వరుడు మరొక కోటీశ్వరుడ్ని తయారుచేయలేడు. అదే ఒక గ్రాడ్యుయేట్ వందమంది గ్రాడ్యుయేట్స్‌ను తయారుచేయగలడు.


- ఎన్.టి.ఆర్.
'సాంబ' చిత్రంలో

## సిబిసియన్‌సి నాయకులు
# జయరాజు ఇకలేరు!




కాటూరు జయరాజు


సిబిసియన్‌సి గ్రూపుల్లో ఓ వర్గానికి అధ్యక్షులైన కాటూరు జయరాజు (కృష్ణాజిల్లా) ఈనెల 05-01-2018 తేదీన కన్నుమూసారు. సెక్రటరీ డా.ఆర్.ఎస్.జాన్ (విజయనగరం) హుటాహుటిన తరలివెళ్లి సమాధి కార్యక్రమంలో పాల్గొన్నారు. అధ్యక్షులుగా సిబిసియన్‌సికి ఎనలేని సేవలందించారని జయరాజుని గుర్తుచేసుకున్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. ఆయన మరణించడంవల్ల ప్రతీయేటా జనవరి మధ్యలో జరిపే మహాసభలను నెలాఖరున 29,30 తేదీల్లో జరిపేందుకు నిశ్చయించామన్నారు సిబిసియన్‌సి సెక్రటరీ మరియు సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ (విజయనగరం) సెక్రటరీ అయిన 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్.



డా.ఆర్.ఎస్.జాన్

## విభజన హామీలు
# అటకెక్కినట్లేనా?





ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన హామీలెన్నో అటకెక్కినట్లే అంటున్నారు విశ్లేషకులు. తెలంగాణ వరకు ఆ యా హామీల అమలు కాస్త ఆలస్యమైనా వారు సాధించుకునే దిశలో కృతకృత్యులౌతున్నారు. ఎటొచ్చీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకే అవి ఆకాశంలో చుక్కల్లా కనబడుతున్నాయి. చుక్కలు కనబడుతుంటాయి, లేవు అనలేము, కానీ అవెప్పటికీ అందవు, అలాగే విభజన హామీల పరిస్థితి ఉందంటున్న చర్చలు ఆంధ్రప్రదేశ్‌లో ఊపందుకున్నాయి. చంద్రబాబు మిత్ర ధర్మం అంటూ నాలుగేళ్లు నెట్టుకొచ్చారు. కేంద్రం వారూ అలాగే ఈ రాష్ట్రాన్ని బుజ్జగించుకొస్తున్నారు. ఇక వచ్చేది ఎన్నికల సంవత్సరం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర ప్రజలకు ఏం చేయాలన్నా దానికి ఉంది ఒకే సంవత్సరం.


ప్రత్యేక హోదా చట్టంలో కాంగ్రెస్ వారు పెట్టలేదు. కాబట్టి సాధించలేకపోయాం అంటూ కాలం నెట్టుకొచ్చిన వారు విశాఖ రైల్వే జోన్ గురించి ఏం చెప్పి తప్పించుకోగలరు? దాన్ని చట్టంలో కాంగ్రెస్ వారు ఉంచారు కదా అన్న చర్చలు అటు రాజకీయ నాయకుల్లోను, ఇటు ప్రజల్లోనూ జరుగుతూనే ఉన్నాయి. దానికి పర్యవసానం ఎలాగుంటుందో ప్రజలేం చేయగలరో ఆ యా ప్రభుత్వాలు చూడక తప్పదంటున్నారు ప్రతిపక్షాలకు చెందినవారు. ఏం జరగనుందో వేచి చూడాల్సిందే!

విశాఖపట్నం

## లూథరన్ చర్చ్ పాస్టర్ దేవదాస్‌కు ఏడాది జైలు!

చర్చి నిధుల గోల్‌మాల్ కేసులో పాస్టర్ దేవదాస్‌కు ఏడాది జైలు వార్త ఉత్తరాంధ్ర క్రైస్తవ మరియు లూథరన్ సంఘాల్లో అనేక చర్చలకు తెరలేపుతోంది. విశాఖపట్నం జగదాంబ సెంటర్లోనున్న ట్రినిటి లూథరన్ చర్చ్ నిర్మాణంలో ఆ తదుపరి కూడా అవకతవకలు జరిగాయన్నదీ మరో చర్చ. నిర్మాణ సమయంలో నిధుల గోల్ మాల్‌కు సంబంధించిన చర్చలు ట్రినిటి సంఘ విశ్వాసుల్లోనే గత మూడేండ్ల నుంచీ సా..గుతున్నాయన్నది విశాఖ క్రైస్తవుల్లో చాలామందికి తెలిసిందే!

భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు! (ఫిబ్రవరి / మార్చి 'క్రైస్తవనాడు'ల్లో)



**'ప్రకటన గ్రంథం' గురించిన పాస్టర్ అబ్రహాము (సంగారెడ్డి, తెలంగాణ) గారి వివరణలు పాఠకులకు అందించనున్నాం. చదివి మీ అభిప్రాయాలు తెలపాలని కోరుతున్నాం. విమర్శలుంటే వాక్యానుసారంగా రాసి పంపాలనీ కోరుతున్నాం. వాటినీ ప్రచురిస్తాం - ఎడిటర్**

విజయనగరం



పాస్టర్ ఉద్యోగానికి ఇక శెలవంటూనే సంఘాధిపత్యానికై పావులు కదుపుతున్న రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్? (వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

## సిబిసియన్‌సి రత్న కుమార్
# అరెస్ట్!



చెక్ బౌన్స్ కేసులో రత్నకుమార్ (కాకినాడ) అరెస్టయ్యారన్న వార్త సిబిసియన్‌సి వర్గాల్లో కలకలం రేపుతోంది.. అనేక చర్చలకు తావిస్తోంది. (వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో)

విశాఖపట్నం

# ఎగ్రిమెంట్‌లో ఆర్గ్యుమెంట్స్!

'క్రైస్తవనాడు' ప్రత్యేక ప్రతినిధి

'వేదాల్లో యేసుప్రభువు దర్శనం' పుస్తకంలో చెప్పబడిందంతా అబద్ధమే అంటున్నారు హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్‌కు చెందిన పాతూరి రాధాకృష్ణారావు మరియు వారి సంబంధులు. దానికి స్పందించిన పుస్తక రచయిత గుండాబత్తిని దేవదానం (విశాఖ) వారిని చర్చకు పిలిచారని తెలిసింది. అందుకు నియమాలను ఏర్పాటు చేసుకునేందుకు ఉభయ పక్షాల వారూ విశాఖలో కూడుకొన్నారు. గుండాబత్తిని చర్చి అందుకు వేదికైంది. ఏర్పాట్లూ గుండాబత్తినే చేసారు.



గుండాబత్తిని దేవదానం



పాతూరి రాధాకృష్ణారావు

పుస్తకంపై చర్చకు సంబంధించి నియాలను ఏర్పాటు చేసుకుందామనుకున్నా.. అనేక ఆర్గ్యుమెంట్‌లు ఏర్పడి రసాభాసగా కూడిక ముగిసింది. చర్చకు ఎగ్రిమెంట్ చేసుకోవడంలోనే జరిగిన ఆర్గ్యుమెంట్‌లు ఏమాత్రం హర్షించదగినవి కావు. ఇరు పక్షాలకు మధ్యవర్తిగా వ్యవహరించిన బత్తిన మణికుమార్ (మండపేట) ఎలాగైనా పుస్తకంపై చర్చ జరిగేందుకు అందరు దోహదపడాలని, అందుకై నియమాలను ఖరారు చేసుకుని అగ్రిమెంట్ చేసుకోవాలని కోరుతూనే ఉన్నారు. అది తొలినుంచీ రసాభాసగా కూడిక ముగిసేవరకు సా..గింది. అయినా ఆయన ప్రయత్నం విఫలమైంది. అందుక్కారణం – పుస్తక రచయిత గుండాబత్తిని, ఆయన వర్గం వారి ప్రవర్తనే అంటున్నారు పాతూరి (మండపేట) వర్గంవారు. కాదు, తప్పులెన్నడానికి వచ్చిన వారి ప్రవర్తనే నేడు ఏదీ తేలకపోవడానికి కారణమంటున్నారు గుండాబత్తిని వర్గం వారు.



ఇరుపక్షాలను వారి వాదనలను మన 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు గమనిస్తూనే ఉన్నారు. అసలేం జరగాల్సింది? ఎలా జరగాల్సింది? అలా జరక్కుండా పోవడానికి కారణాలేంటి? అన్న సమాచారం తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు.

(మొదటిపేజీ తరువాయి) ఇంతకంటే హేయమైనది మరొకటి లేదన్న పెద్దలనూ బలితీసుకుంటున్నారు. అందనేకులు మేమూ దేవునికి 'వీర' భక్తులమంటుంటారు. అంతకంటే దౌర్భాగ్యం మరోటిలేదన్నది 'సత్య' దూరంగాదు.




**ఆయన (యేసుక్రీస్తు) మన నిమిత్తము తన ప్రాణముపెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలిసికొనుచున్నాము. మనముకూడ సహోదరుల నిమిత్తము మన ప్రాణములను పెట్ట బద్ధులమై యున్నాము.** ★

శక్యమైతే మన ప్రాణం సహోదరుల నిమిత్తం పెట్టాలన్నది యేసుబోధ. దాన్నే నాడు ఆయన శిష్యులు అనుసరించారు. తమ చేతల్లో లోకానికి చూపారు. అదే క్రైస్తవులకు మాదిరి. దేవుడు నాడు ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ధర్మశాస్త్రాన్ని వారు తమ బ్రతుకున కనబర్చలేకపోయారు. దాన్ని పాటించుట అసాధ్యమన్నచందాన వారి జీవనం పరిశుద్ధ గ్రంథంలో సుస్పష్టం. మనుషులు పాటించని కట్టడలు దేవుడిస్తారాయన్న ఇంగితం కూడా వారిలో లేదన్నదే క్రైస్తవ పండితుల అభిప్రాయం. కాబట్టే వారు దేవుని సత్యమును అవలంబింపలేక 'పోయారు'. దేవుడిచ్చిన 'సత్యము'నకు స్వరూపంగానే యేసు జీవించారు. ప్రతి ఆజ్ఞను కట్టడను తన బ్రతుకున నాడున్న వారికి కనబర్చారు. తద్వారా తన్ను వెంబడించే వారికి మాదిరి చూపారు. అది వారికి నచ్చలేదు. వారికే ఏంటి? నేడున్న అనేకులకూ అదినచ్చదు. అందుకు అక్షరసాక్ష్యంగా 'వారిలో మంచివారు ముండ్ల చెట్టు వంటి వారు' అని మంచివారిని గురించి పరిశుద్ధ గ్రంథమంటోంది.

**నీ (దేవుని) వాక్య సారాంశము సత్యము.** ★


దేవుని వాక్యము సత్యము.. దాని సారాంశము సత్యము. దాన్ని సంపూర్ణంగా 'తనలో' లోకానికి చూపిన 'సత్యస్వరూపుడు' ప్రభువైన యేసుక్రీస్తు. ఇది క్రైస్తవుల సంపూర్ణ విశ్వాసం. ఆ విశ్వాసమే లోకానికి ప్రకటించబడుతుంది. దాన్ని బట్టే అనేకమంది తమ పాత బ్రతుకుల్లోనున్న అనేక దుష్టక్రియలను విడచి సమాజానికి మేలు చేసేవారిగా మారి పోతున్నారు. తుదకు తమకున్నవీ పోగొట్టు కునేందుకు ఇష్టపడు తున్నారు. తద్వారా వారి కుటుంబాలకేగాక వారి తరం వారికి, ఇతరులకు కూడా ఉపకారులై కీర్తించబడుతున్నారు. అందును బట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం. అట్టి ఆశీర్వాదాలకు కారణభూతుడు, ప్రభువైన యేసుక్రీస్తును మరింత మందికి సత్యవాక్యప్రకారము పరిచయం చేయాలన్న ఆశ కలిగుండుట క్రైస్తవుల లక్ష్యం కావాలన్నది పరిశుద్ధ గ్రంథం. ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవుని వాక్య వాగ్దానాన్ని బట్టి ఆ లక్ష్యానికి చేరువౌతూనే ఉంది. తద్వారా దేవుని సేవ, దేశ సేవలో ముమ్ముందుకెళ్లాలని ఆశిస్తూ.. వారు అందరికోసం ప్రార్థిస్తుంటారు. అదే వారికి 'సత్యవంతుడైన' దేవుని ద్వారా 'సత్యస్వరూపుడైన' యేసుక్రీస్తు చూపిన, నేర్పిన మాదిరి. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.**

# మన పిల్లలు దేవుని పిల్లలు

**దా**వీదురాజు గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వభావరీత్యా మనందరిలాంటివాడే అయినా దేవునితో ఆయనకున్న అనుబంధం మాత్రం ఎంతో అసాధారణమైనది. ఎన్నో ఒడుదుడుకులతో సాగిన జీవితంలో ఆయన సాధించిన విజయాలు బోలెడు. అయితే తన తరువాత సింహాసనాన్ని అధిష్టించనున్న తన కుమారుడైన సొలోమోను కోసం తండ్రిగా దావీదు దేవుని నుంచి పొందిన వాగ్దానం ఆ విజయాలన్నింటికెల్లా అత్యంత ప్రాముఖ్యమైనది. 'నేను అతనికి తండ్రిగా ఉంటాను. అతడు నాకు కుమారుడుగా ఉంటాడు' (1దిన.17:13) అన్నది తన కొడుకు కోసం ఆయన పొందిన వాగ్దానం. ఒకవేళ ఇదే వాగ్దానాన్ని దేవుడు మన పిల్లలకు సంబంధించి మనకు కూడా ఇవ్వగలిగితే అంతకన్నా ఏంకావాలి?

పరీక్షల్లో 99 మార్కులొచ్చినా, ఒక మార్కు తగ్గిందంటూ పరీక్ష రాసిన పిల్లాడు అతని తల్లిదండ్రులూ వాపోతున్న పోటీ సమాజంలో నేడు మనం ఉన్నాం. ఒకప్పుడు మన తల్లిదండ్రులు తమకున్న గంపెడు పిల్లలకోసం పడిన హైరానా కన్నా, మనం మనకున్న ఒకరిద్దరు పిల్లలకోసమే ఎన్నోరెట్లు ఎక్కువగా హైరానాపడే పరిస్థితులున్నాయి ఈనాడు. పిల్లలకోసమే మన ఆదుర్దా. క్షణక్షణానికీ అనూహ్యమైన వేగంతో మారుతున్న ప్రస్తుత పోటీ సమాజంలో ఆ వేగాన్ని అందుకోవడానికి ఆరాటపడే తల్లిదండ్రులు అందరూ కాగా, ఆ వేగాన్ని అందుకోలేక చతికిలపడేవాళ్ళే అందులో చాలామంది. ఈ నేపథ్యంలోనే దేవుడు దావీదుకిచ్చిన వాగ్దానాన్ని విశ్వాసులైన ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలకోసం స్వతంత్రించుకోవాలి. 'మన పిల్లలు దేవుడు మనకిచ్చే బహుమానాలు' అని బైబిలు చెబుతోంది (కీర్తన 127:4) అందుకే ఆ బహుమానాల్ని తిరిగి ప్రభువుకే అప్పగించి, పరలోకపు తండ్రిగా నా పిల్లల భవిష్యత్తును తీర్చి తిద్దమంటూ మనం ప్రభువు సన్నిధిలో వారికోసం ప్రార్థించ గలిగితే, మన పిల్లలకు అదే మనం ఇవ్వగలిగిన అమూల్యమైన కానుక.



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్


మన పిల్లల కోసం ఎంతో ప్రయాసపడతాం. కాని వారి కోసం ఎంత సమయాన్ని మనం మోకాళ్ళమీద ప్రార్థనలో గడుపగలుగుతున్నాం? అన్న ప్రశ్న తప్పక మనం వేసుకోవాలి. మన పిల్లలకు ప్రభువే పరలోకపు తండ్రిగా ఉంటే, వారి భవిష్యత్తు ఎంత అద్భుతంగా ఉండగలదో ఆలోచన చేయండి. మన పిల్లలు ముందుగా దేవుని గురించి తెలుసుకోవాలి. అందుకు తల్లిదండ్రులుగావారిని మనం ప్రోత్సహించాలి. మన పిల్లల జయకరమైన జీవితానికి, భవిష్యత్తుకు వారు దేవున్ని తెలుసుకొని ఆ దేవునితో అనుబంధం పెంచుకోవడమే పునాదిగా మారుతుంది. 'మీ చింత యావత్తూ నామీద వేయండి' అని ప్రభువే స్వయంగా మనకు చెబుతుండగా (1 పేతురు 5:7) మన పిల్లల భవిష్యత్తు గురించి మనం ఇక చింతింపవలసిన పనిలేదు. 'నా పిల్లలకు మీరు తండ్రిగా ఉండండి. వారిని మీకు కుమారులుగా కుమార్తెలుగా స్వీకరించండి' అని అనుదినం మనం ప్రార్థించగలిగితే, మన పిల్లలు సమాధానంతో, ఆనందంతో నిండిన అందమైన భవిష్యత్తుకు తప్పక వారసులమవుతారు. ఆ పనికి ఈ రోజునుండే మనం పూనుకోవాలి మరి. ఇది ఆలస్యం చేసే విషయం అసలే కాదు.

క్రైస్తవ విశ్వాసులైన
కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య, బి.సి. తదితర కులాల
వివాహ సంబంధాల కోసం
సంప్రదించండి : కె.ఏడుకొండలరెడ్డి, నెల్లూరు. ఫోన్ : 9440649277



పి.ఇమ్మానుయేలు

2017 డిసెంబర్ నెల 1-15 'క్రైస్తవనాడు'లో పి.ఇమ్మానుయేలు (విశాఖ) గారు వ్రాసిన 'జ్ఞానుల చరిత్ర' ఆర్టికల్‌పై స్పందించారు బిషప్ జాన్ దేవదాస్ (హైద్రాబాద్)గారు. ఆ స్పందనలో.. సరిచేస్తు వారూ కొన్ని విషయాలను తెలిపారు.. ఆ యా వివరాలు వీలునుబట్టి సంపూర్ణంగా అందించగలమని తెలుపుతున్నాం – ఎడిటర్.



బిషప్ జాన్ దేవదాస్

**ఇద్దరు లేక ముగ్గురు!**

**నా చిన్నప్పుడు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చాలన్నది ఎక్కువగా వినేవారం, సినిమాల్లోనూ, వీధుల్లోనూ దాని తాలూక ప్రకటనలు చూసేవారం. ఇప్పుడేమో సేవకులకు ఇద్దరు లేక ముగ్గురు పెళ్లాలని వింటున్నాం. ఇది కడు ధౌర్భాగ్యమంటున్నారు దేవుని వాక్యాన్ని తమ జీవనంలో చూపేవారు**

**- బ్రదర్ వై.కనకరాజు, హోలీ బైబ్లిసిస్ట్.**



# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

## క్రీస్తు... క్రైస్తవనాడు బోధ

యేసుక్రీస్తు బోధే.. ఆయన శిష్యులైన నాటి అపొస్తులుల బోధ. నేడు 'క్రైస్తవనాడు' బోధ అదే ఒరవడిని కొనసాగిస్తోంది. పరిశుద్ధ గ్రంథంలో ఉన్నదున్నట్లు చెబితే అనేకమంది బోధకులు, వారి అనుసరులు సహించలేరు. అందుక్కారణం వారిప్పటికే ఆ యా అంశాలను 'తమిష్టానుసారం' విశ్వాసులకు చెప్పేశారు. తమ వెంటే ఉన్న మరి కొందరి బుర్రల్లోకి దాన్నే ఎక్కించేశారు. విశ్వాసులైనా సత్యం వైపు ఓ నాడు మరలొచ్చేమోగాని ఆ బోధకులు, వారి అనుచరులు మాత్రం ఆ యా బోధల్ని వీడరు. వారికి వీరాభిమానులై అది దుర్బోధని గ్రహిస్తున్నా మారరు. వాక్యం యెడల అనగా దేవుని యెడల భయభక్తులు లేకుండుటే అందుకు మరో కారణం. అట్టివారు యేసుని ఎవరేమన్నా, పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడినవి అసంబద్ధాలన్నా పట్టించుకోరుగాని, వారిని దుర్బోధలతో పెంచుతున్న వారినేమాత్రం అన్నా ఊరుకోరు. వారికి యేసుకంటే ఆ దుర్బోధకులే ఎక్కువ.ఇలాంటివారు తెలుగు రాష్ట్రాల్లో కోకొల్లలు. ఈ దుర్బోధలు క్రైస్తవ సమాజాన్ని గలిబిలి చేస్తున్న రోజుల్లో.. దేవుని ప్రణాళికలో ఓ భాగమై మీ ముందు కొచ్చిందే 'క్రైస్తవనాడు'. దుర్బోధకులెంతటి వారైనా 'క్రైస్తవనాడు' విడిచిపెట్టట్లేదు. సత్యము అంటే ఏంటో నిరూపిస్తూ ఇప్పటికెందరో దుర్బోధకుల ఆటకట్టించింది.. కట్టిస్తూనే ఉంటుంది. అందెట్టి సందేహం లేదు. క్రీస్తు బోధే మనకు నరలోకంలో శాంతి సమాధానాలిస్తుంది. తుదకు 'పరలోకం' చేరుస్తుంది. అందుకే ఎవరిష్టపడినా.. పడకున్నా మేం చెప్పేది పరిశుద్ధ గ్రంథం బోధే. మా కోసం ఆస్తులు కూర్చుకునే ఏ మంత్ర తంత్ర గారడీ విద్యలను ప్రదర్శించే బోధ చేయము.. ఎవరికీ నేర్పము. ఈ లోకాన్ని ఏక్షణాన్నైనా వీడి దేవుని చెంతకు వెళ్లాలన్నది ఎరిగి, ఆ ఆశతో ఈ లోకాన జీవన విధానములో భయభక్తులు కలిగి జీవిస్తున్నవారము. అందువల్లే మోసపు మాటలు..చేష్ట చేస్తూ ఆస్తులకై వెంపర్లాడము. ఎకరాలకు ఎకరాలు కొనేందుకు సాహసించలేము. ఏ మొచ్చినా.. ఏమున్నా అదంతా అపొస్తులులు చూపిన మాదిరిలోనే.. 'క్రైస్తవనాడు' మరింత విస్తరించేందుకు మరియు 'అక్కర'గల వారికి సహకరించేందుకే వాడతాం. ఇకపై సోషల్ సైట్లలోను, టివి చానల్లలోను దేవుని ఘనమైన మాటల్లోగల భావాన్ని మీరు ప్రత్యక్షంగా చూడగలరు. అందుకోసం మీ మీ కుటుంబ ప్రార్థనల్లో 'క్రైస్తవనాడు' పరిచర్యలను గుర్తుచేసుకోగలరన్నది నా కోరిక. ప్రార్థిస్తారని ఆశిస్తూ...!

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C*** **: 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.**

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

**'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.**

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



మనుష్యులను భూమి మీద దేవుడు చేసి, స్వాతంత్ర్యమిచ్చి వారు చేసిన కార్యాలను బట్టి దేవునికొచ్చే ఘనతను చూచి ఆనందించాలని దేవుడు కోరుకున్నారే గాని, వారి వల్ల వచ్చే చెడ్డ పేరును మాత్రం దేవుడు కోరుకోవడం లేదు. దేవుడే కాదు, భూమి మీద ఏ తండ్రీ తన కుమారుని వలన మంచిపేరే గాని చెడ్డపేరు వచ్చుట సహింపడు. దేవునికి సృష్టి ప్రారంభం నుండి మంచిపేరు కంటే చెడ్డపేరు వస్తూనే ఉంది. తుదకది దేవుడు సంతాపపడేందుకూ దారి తీసింది. ఇక మనుష్యులు మారరని దేవుడు మనుష్యులను చేసినందుకు హృదయములో నొచ్చుకొని భూమితోబాటు అప్పటి వరకు ఉన్న ప్రతీదాన్ని నాశనం చేయాలని అనుకున్నారు. **తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను. ★**

అప్పటికాలంలో వారిని వెంటనే నాశనం చేయలేదు. నోవాహు అనే భక్తునికి ఓడ సిద్ధపరచమని దాని పరిమాణం దానికి కావలసిన వస్తువులను కూడా చెప్పి రక్షణ సువార్త ప్రకటింపజేశారు. దేవుడు అక్కడ కూడా మనుష్యులమీద తనకున్న ప్రేమను బట్టి ఒకరైనా మారకపోతారాయని సువార్తను ప్రకటింపజేసారు. **దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవాహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు, అనగా చెరలో ఉన్న ఆత్మల యొద్దకు, ఆయన ఆత్మరూపిగానే వెళ్ళి వారికి ప్రకటించెను. ★**

వారు మారుతారని దేవుడు ప్రకటింపజేస్తే వారు మారుటకు బదులు, హేళన చేయుట మొదలు పెట్టారు. కాని, దేవుడిచ్చిన గడువు (ఓడకట్టిన దినాలు) పూర్తి అయిపోయినా ఒక్కరు కూడా మారకపోవటంతో దేవుడు జలప్రలళయాన్ని భూమిపైకి రప్పించగా, భూమి మీద ఉన్న ప్రతి దానిని ఆ జలప్రళయం తుడిచివేసింది. ఎనిమిది మందే ఆ జలప్రళయంలో నుండి రక్షింపబడ్డారు. **ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. ★**

ఆ ఎనిమిది మందీ నోవాహు కుటుంబీకులు. నోవాహు, ఆయనకు పుట్టిన ముగ్గురు కుమారులు (షేము, హాము, యాపెతు) ఆయన కోడళ్లు మరియు ఆయన భార్య. అంటే ఆ ఇంటి వారే తప్ప బయటివారెవరు మారలేదని అర్థమవుచున్నది. అంత పెద్ద ఓడను ఆ కుటుంబం నిర్మించలేదని మనం గ్రహించగలం. ఎందుకంటే ఒక అంతస్తు ఇల్లు కట్టడానికే పది ఇరవై మంది అవసరపడతారు. మరి అంత పెద్ద ఓడ కట్టించిన నోవాహు ఇంకెంత మంది పనివారిని పెట్టి ఉంటాడు? ఒకసారి ఆలోచించండి! అంటే ఆయన దగ్గర పనిచేస్తున్న ఓడ కట్టిన వారు కూడా మారలేదు. దేవుడు అబ్రహాముతో సొదొమా - గొమొఱ్ఱ పట్టణాలను నాశనం చేస్తున్నానని చెప్పి, ఆ ఊరిలో కనీసం 10మంది నీతిమంతులు వున్నా, నాశనం చేయనన్నారు.

అలాగే దేవుడు నీనెవె పట్టణాన్ని నాశనం చేయబోతున్నానని ఆ ఊరి ప్రజలకు, రాజులకు చెప్పమని యోనాని పంపించారు. కాని, సొదొమా - గొమొఱ్ఱ పట్టణాలలో నీతిమంతులు దేవుడు చెప్పిన సంఖ్యకన్నా తక్కువగా ఉన్నట్లు మనం గ్రహించుకోవాలి. కాబట్టి ఆ ఊరిని దేవుడు నాశనం చేసారు. నీనెవె పట్టణంలో నీతిమంతులు లేకపోయినను, ఆ వార్త విని పశ్చాత్తాపం చెంది రాజుతో సహా గోనెపట్ట కట్టుకొని దేవునికి మొఱ్ఱపెట్టుకున్నారు కాబట్టే వారు రక్షింపబడ్డారు. అదేవిధంగా నోవాహు కాలంలో మనుషులు అలా చేసుంటే దేవుడు నాశనం చేయకపోవును. ఎందుకంటే మారితే ఇష్టపడే దేవుడాయన. నాశనం చేయాలని దేవుడు ఎప్పుడు కోరుకొనరు. ఎందుకంటే నాశనం చేస్తే తన పిల్లలు తనకు దూరమైపోతారు. నరకాగ్నికి చేరువవుతారు. అది ఆయనకు ఇష్టంలేనిది. అదే మారితే తన చెంతకు చేరుతారని దేవుని ఆశ. అందువలన ఆయన దీర్ఘశాంతంతో ఎదురుచూస్తున్నట్లు లేఖనాలు తెలియజేస్తున్నాయి. తన పోలికలో పుట్టిన పిల్లలు తిరిగి తన యొద్దకే చేరాలన్నది ఆయన ఆశ.

**క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513**

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# క్రైస్తవుల మహా సమ్మేళనం క్రైస్తవంలో సంచలనం.. విజయవాడ వేదికగా!


జోసఫ్ మోజెస్

- మొన్న - అతడెవరు అన్నది ఎరుగని క్రైస్తవులు
- నిన్న - జిల్లాల వారీగా కేవలం సేవకులకే పరిచయం
- నేడు - అశేష ఆంధ్ర, తెలంగాణ క్రైస్తవులకేగాక, క్రైస్తవేతరులకూ పరిచయమయ్యారు
- ఎవరా వ్యక్తి? ఏమాతని కథ? అంటూ ఆసక్తితో అరుదెంచారు జనం
- కేవలం ఓ వ్యక్తితో సాధ్యమయ్యే సమ్మేళనం ఇదంటే నమ్మలేకున్నాం అన్న చర్చలకు వేదికైంది.. విజయవాడ బసవపున్నయ్య స్టేడియం!!

- అంతటికీ అన్నిటికీ కారణం - 'ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్' స్టేట్ కన్వీనర్ - 'ఆలీవర్ రాయి'!
- 'ఆలివర్ రాయి' క్రైస్తవాన్ని ఎలా చూడాలనుకుంటున్నారు? ఆంధ్ర రాష్ట్రంలో క్రైస్తవానికి ఏం కావాలని కోరుకుంటున్నారు
- అందుకు ప్రభుత్వం ఏ విధంగా స్పందించాలని ఆశిస్తున్నారు?

- క్రైస్తవ జనాంగానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయ సహకారాల కోసం తానేవిధంగా పాటుపడాలనుకుంటున్నారు? తదితర విషయాలు ఆయన మాటల్లోనే.. తెలుసుకొనే అవకాశాన్ని 'క్రైస్తవనాడు' ఫిబ్రవరి నెల నుంచి కల్పిస్తోంది. వాటిపై తగురీతిన స్పందించే అవకాశం మీకూ ఉందని తెలుపుతున్నాం.

విజయవాడ బసవపున్నయ్య స్టేడియంలో జనవరి 9వ, తేదీన జరిగిన 'క్రైస్తవుల మహా సమ్మేళనం' సభకు సంబంధించిన చిత్రమాలికతోబాటు అనేకమంది క్రైస్తవుల మాటల్లో దొర్లినవాటిలో కొన్నింటిని మాత్రమే మీకిలా అందించాం. మిగతా విషయాలు, మీ స్పందనలూ ఫిబ్రవరి నుంచి 'క్రైస్తవనాడు' పేపర్లలో చదువుకొనే సౌలభ్యాన్ని కల్పిస్తున్నాం - ఎడిటర్.


"ఎ హ్యాండ్ బుక్ ఫర్ ది క్రిస్టియన్ కమ్యూనిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్"
5వ, ఎడిషన్‌ను ప్రారంభిస్తున్నప్పటి చిత్రం
ఈ పుస్తకంలో ఉన్న అంశాలు క్రైస్తవ హక్కులకు సంబంధించిన అనేక విషయాలను తెలిపేట్లుందని ఆ పుస్తకాన్ని గురించి నాడనేకులు మాట్లాడారు.. చెప్పుకున్నారు.



'ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్' స్టేట్ కన్వీనర్ ఆలీవర్ రాయి












← మన్నా మినిస్ట్రీస్ అధినేత రెవ.డా.ఎర్నెస్ట్ కొమనాపల్లి, రెవ.డా.కె.ప్రతాప్ సిన్హా, జాన్ పి.లాజరస్, రెవ.చార్లెస్ పి.జాకబ్, రెవ.డా.విశ్వప్రసాద్, బ్రదర్ బెన్‌హర్ జక్కుల, రెవ.డా.దీవెన కుమార్, రెవ.డా.రవిబాబు అద్దేపల్లి, బిషప్ సుభాకర్ శాస్త్రి, రెవ.డా.జుహాని హెలోనెన్, రెవ.డా.మూర్తిరాజు

వీడియో ద్వారా అభినందనలు తెలిపిన అపో.రంజిత్ ఓఫీర్ మరియు రెవ.జ్యోతిరాజు →





# అవిశ్వాసము

**అ**విశ్వాసమంటే విశ్వాసము లేకపోవడము. విశ్వాసము కానిదేదో అది పాపము. 'విశ్వాసము' అనేది ఆత్మపరము. మన హృదయము విశ్వాసముతో నింపబడాలి. విశ్వాసులు అని పిలువబడుతున్నాము. ఒకవేళ మన హృదయములో అవిశ్వాసముంటే తొలగించుకోవాలి. అవిశ్వాసమునకు మనము చోటివ్వకూడదు. అవిశ్వాసమును పుట్టించేది సాతానుడు. ఆదికాం. 3వ అధ్యాయములో అవునా? ఇది నిజమా? దేవుడు ఈ పండు తినకూడదని చెప్పాడా? అని హవ్వలో అవిశ్వాసమును కలిగించాడు. యేసు ప్రభువు శిష్యులు ప్రభువుతోనే నడిచారు. ప్రభువు చేసిన అద్భుతములన్నీ చూశారు. అయినను వారిలో అవిశ్వాసమును చూచినప్పుడు ప్రభువు వారిని గద్దించాడు. విశ్వాసములేని మూర్ఖతరమువారలారా అంటూ గద్దించాడు. అల్ప విశ్వాసులారా, మీరింకను నమ్మికలేకయున్నారా? అంటున్నాడు. అందుకే శిష్యులు ప్రభువా, మా విశ్వాసమును వృద్ధిపరచుమని ప్రార్థించారు (లూకా 17:5). ఈ లోకమును జయించే విజయము విశ్వాసమే గనుక మన హృదయములో నుండి అవిశ్వాసమును తొలగించుకోవాలి; విశ్వాసముతో నింపబడాలి.



**డా.జాయ్ చెరియన్**
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైదరాబాద్)

ఈనాడు అనేకులు విశ్వాసములో బలహీనులవుతున్నారు. ప్రార్థన చేస్తున్నారు. గాని దేవుడు కార్యము జరిగిస్తాడనే విశ్వాసమును కలిగియుండడము లేదు. విశ్వాసము లేకుండ దేవునికిష్టులైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చేవారు దేవుడున్నాడని నమ్మాలి. తనను వెదకు వారికి ఫలము దయచేస్తాడని నమ్మాలి. నీవు నీ విశ్వాసము ద్వారా దేవుని ఘనపరచాలి. దేవుని ఘనపరచేవారిని దేవుడు ఘనపరుస్తాడు.కాబట్టి దేవునియందు ప్రగాఢమైన విశ్వాసము కలిగియుండాలి.

అవిశ్వాసమనేది నీలో ఉండకూడదు. యేసుప్రభువు ఎవరు? ఆయన పరమునుండి భూలోకమునకు వచ్చాడా? సిలువపై మరణించాడా? ఆయన సిలువలో ప్రాణము పెడితే పాపములుపోతాయా? ఆయన మరణమును గెలిచి మృత్యుంజయుడై లేచాడా? పరలోకమునకు ఆరోహణమయ్యాడా? మరల తిరిగి వస్తాడా? అసలు పరలోకము నరకము అనేవి ఉన్నాయా? అనే అనుమానములు నీలో ఉండకూడదు. క్రైస్తవ జీవితము అనుమానములతో, అవిశ్వాసముతో ముందుకు సాగదు. విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి నిజస్వరూపమును, అదృశ్యమైనవి ఉన్నవనుటకు రుజువునై ఉన్నది.

యేసుప్రభువు దేవుడని, ఆయన పరలోక భాగ్యమును విడిచిపెట్టి శరీరధారిగా ఈలోకమునకు అరుదెంచి సర్వమానవాళి పాపముల కోసము సిలువలో మరణించాడని; మూడవదినమున మరణము గెలిచి పునరుత్థానుడయ్యాడని విశ్వసించాలి. యేసుప్రభువు దేవుడని నోటితో ఒప్పుకున్నందున మనము రక్షింపబడతాము. మనము క్రియల ద్వారా కాకుండ దేవుని యొక్క ఉచితమైన కృపద్వారానే రక్షింపబడ్డాము. క్రైస్తవ జీవితము విశ్వాస జీవితము. ప్రార్థన చేసినప్పుడు మీరు అడిగిన వాటినెల్లను పొందియున్నామని నమ్ముడని యేసుప్రభువు చెప్పాడు. అవిశ్వాసముతో ప్రార్థన చేస్తే ఫలమేమీ పొందలేవు. యేసు నామములో ప్రార్థించి అడిగినవన్నీ దేవుడు ఇస్తాడని విశ్వసించాలి. కావున నీ హృదయంలోనుండి అవిశ్వాసము, అనుమానము సందేహము తొలగించుమని ప్రార్థించాలి. నీ సమస్యలు తీరుతాయని, నీ రోగము బాగవుతుందని నమ్మాలి. ఇద్దరు గ్రుడ్డివారు ప్రభువు దగ్గరకు వచ్చి చూపు దయచేయుమని అడిగారు. ప్రభువు వారితో నేను ఈపని చేయగలనని మీరు నమ్ముతున్నారా? అని ప్రశ్నిస్తాడు. వారు అవును మేము నమ్ముచున్నామన్నప్పుడు, మీ నమ్మికచొప్పున మీకు కలుగును గాక అనగానే వారు స్వస్థపరచబడి చూపు పొందారు. నీవు నమ్మితే నీ కన్నులారా దేవుని కార్యములు చూడగలవు. కావున విశ్వాసముతో నీ హృదయం నిండియుండాలి. అవిశ్వాసము నీలో రాగానే బంధించి పారద్రోలాలి. దేవుని వాక్యము ఎత్తిపట్టి ప్రార్థించి విశ్వాసము పొందాలి.

***'దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు. వారు చెడిపోయినవారు అసహ్యకార్యములు చేయుదురు.'***

***– కీర్తనలు 14:1***

దేవుడు లేడని బుద్ధిహీనులు, మూఢులంటారు. దేవుడు లేడు, నేను నమ్మను అంటే నీవే నష్టపోతావు. దేవుడు ఉన్నాడు. ఆయన సర్వాంతర్యామి, అదృశ్యదేవుని స్వరూపి. దేవుని కార్యములు నీవు అనుభవిస్తున్నావు. దేవుని మహత్తరమయిన శక్తిని అనుభవిస్తున్నాము. ఆయన కార్యములు చూస్తున్నాము. ఎలక్ట్రిసిటీని చూడలేము గాని దానిని తాకితే మరణమైపోతాము. విద్యుచ్ఛక్తి వలన పనిచేస్తున్నాయి. విద్యుచ్ఛక్తి యొక్క మేలును అనుభవిస్తు విద్యుచ్ఛక్తిలేదు; నేను నమ్మనంటే చెల్లుతుందా? ఆలాగుననే దేవుడున్నాడు. ఆయన యుగయుగములకు తరతర ములకు దేవుడుగా ఉన్నాడు. ఆయనయందు విశ్వాసముంచాలి. నీ హృదయములోకి ఆహ్వానించాలి.

ప్రభువు అవిశ్వాసులను బలపరుస్తాడు. యేసుప్రభువు శిష్యుడైన తోమా యొక్క అవిశ్వాసమును బాగుచేసాడు. యేసుప్రభువు శిష్యులలో ఒకడైన తోమా ప్రభువు పునరుత్థానుడయ్యాడంటే నమ్మ లేదు. నేను ఆయన గాయములు చూచి, ఆయన ప్రక్కలో వ్రేలు పెడితేగాని నమ్మనంటాడు. అప్పుడు ప్రభువు అతనికి ప్రత్యక్షమై – తోమా, నీ చేయి చాపి నీ వ్రేలు నా గాయములలో పెట్టుమంటాడు. వెంటనే తోమా ప్రభువుయందు విశ్వాసముంచాడు. అప్పుడు ప్రభువు – తోమా, నీవు చూచి నమ్మితివి గాని చూడక నమ్మినవారు ధన్యులు. అవిశ్వాసివి గాక విశ్వాసివై యుండుమని చెబుతాడు (యోహాను 20:24–29 వచనములు).

***'అందుకు యేసు వారితో ఇట్లనెను, – మీరు దేవునియందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచి – నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్నవాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను.' – మార్కు 11:22-24***

(మిగతా 7లో)

# దేవునికేది ప్రీతికరం?



శ్రీమతి డి.వివేకవతి.జో.
అధ్యక్షులు : తెలుగు బాప్టిస్ట్ చర్చ్
నెల్లిమర్ల, విజయనగరం.

నీ – దూప, దీప, నైవేద్యములు – పరిశుద్ధ దేవుడు కోరలేదు
గానీ – నీ ప్రార్థన ధూపమువలెను – సాయంకాలము చేతులెత్తి ప్రార్థించుటే ఆయనకు ప్రీతికరం
నీ – పట్టుపీతాంబరములు చీనీ చినాంబరములు నిత్యనివాసి కోరలేదు
గానీ – నీవు దీనమనస్సు అనే వస్త్రము ధరించుకొనుటే ఆయనకు ప్రీతికరం
నీ – స్వర్ణరజిత ఆభరణముల సమర్పింప నీ సత్యదేవుడు కోరలేదు
గానీ – దయ, కనికరములనెడి అక్షయాలంకారములు ఆయనకు ప్రీతికరం
నీ – రుచ్యములైన బోనము పానము జీవిధిపతి కోరలేదు
గానీ – ఆకలిగొన్న వానికి అన్నముపెట్టి పేదలపాలిటనీవు పెన్నిధికావాలనేదే ఆయనకు ప్రీతికరం
నీ నిరాడంబర జీవితం – వినమ్రహృదయం – దీనమనస్సు కలిగి – నీ నిజ దేవుని ఎదుట ప్రవర్తించుటయే ఆయనకు ప్రీతికరము

తెలంగాణ

# బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, సిస్టర్ శివలక్ష్మి దంపతులు ప్రసంగీకులుగా వికారాబాద్, సదాశివపేట, సంగారెడ్డి ప్రాంతాల్లో సభలు!







సభలో వాక్యమందించిన సిస్టర్ శివలక్ష్మి మరియు ప్రేమ్ కుమార్ దంపతులు. ముఖ్య అతిథిగా విచ్చేసిన 15వార్డు కౌన్సిలర్ శ్రీమతి అనంతమ్మ.











సదాశివ పేట, సంగారెడ్డి, వికారాబాద్ తదితర ప్రాంతాల్లో సువార్త అందిస్తున్న బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, సిస్టర్ శివలక్ష్మి దంపతులు.

వారు చేస్తున్న సువార్త ప్రకటన మరింత విస్తరించేందుకై ప్రార్థించాలని కోరుతున్నారు.

# అవిశ్వాసము

**(6వ, పేజీ తరువాయి)** నీ సమస్య ఏదైనా నీవు దేవుని యందు విశ్వాసముంచాలి. పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగములు, వివాహముల విషయములో దేవుని ఆశ్రయించాలి. అనారోగ్యము, కోర్టుకేసులు, ఆర్థిక సమస్యలు, శరీర రుగ్మతలలో వైద్యుల బెదిరింపులు, నీ సమస్య ఏదైనా నీ భయమేదైనా నీవు దేవునియందు విశ్వాసముంచాలి. ఆయన ఎంతైనా నమ్మదగిన దేవుడు. నీవు నమ్మిన యెడల నీ జీవితములో దేవుని మహిమకార్యములు చూస్తావు. నీలో అవిశ్వాసముంటే దేవుని కార్యములు చూడలేవు. నీ అవిశ్వాసముచేత దేవుని కార్యములను అడ్డగిస్తావు.

***'అందుకు యేసు – ప్రవక్త తన దేశములోను తన బంధువులలోను తన యింటివారిలోను తప్ప మరి ఎక్కడను ఘనహీనుడు కాడని చెప్పెను. అందువలన కొద్దిమంది రోగులమీద చేతులుంచి వారిని స్వస్థపరచుట తప్ప మరి ఏ అద్భుతమును ఆయన అక్కడ చేయజాలకపోయెను. ఆయన వారి అవిశ్వాసమునకు ఆశ్చర్యపడెను.' – మార్కు 6:4,5***

నీ జీవితములో అద్భుత కార్యములు జరగాలంటే నీలో విశ్వాసముండాలి. నీలో అపనమ్మకముండకుండ సహాయము చేయుమని ప్రార్థించాలి. నీవు దేవుని వాగ్దానములు, దేవుని సేవకుల నోటినుండి వచ్చే మాటలు నమ్మాలి.

అవిశ్వాసులు అగ్ని గంథకములతో మండు గుండములలో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము (ప్రకటన 21:8). మొదటిది శారీరక మరణం, రెండవది ఆత్మమరణము. అవిశ్వాసులు మరణమైన తరువాత అగ్ని గంథకములతో మండుగుండములో వేయబడతారు. నిత్య నరకాగ్ని పాలవుతారు. కాబట్టి అవిశ్వాసమును తొలగించుకోవాలి. విశ్వాసముతో నిత్య రాజ్యములోకి ప్రవేశించాలి.

*'జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి.' – హెబ్రీ 3:12*

***'మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్పగించెను.' – రోమా 1:28.***

దేవుడు లేడని చెప్పేవారిని, తమ హృదయములలో దేవునికి చోటియ్యని వారిని దేవుడు చేయరాని కార్యములు చేయుటకు వారిని భ్రష్టమనస్సుకు అప్పగిస్తాడు. కాబట్టి అలాంటి దుష్టహృదయము నీలో లేకుండ జాగ్రత్తపడాలి. దేవుడు లేడని చెప్పేవారికి ఆధారము ఎవరు? వారు దిక్కులేని దరిద్రులని చెప్పవచ్చు. యెహోవా తమకు దేవుడుగాగల జనులు ధన్యులు. దేవుడు మనకు దిక్కుగా ఉన్నాడు. నీ శ్రమలలో, సమస్యలలో, అనారోగ్యములో దేవునికి ప్రార్థన చేసినప్పుడు దేవుడు నిన్ను ఆదరించి ధైర్యపరుస్తున్నాడు. సమస్యలు జయించే శక్తినిస్తున్నాడు. నిన్ను స్వస్థపరుస్తున్నాడు. నీకు కావలసిన ఈవులన్నీ అనుగ్రహిస్తున్నాడు. కాబట్టి దేవుడు లేడని అనుటకు మించిన దారిద్ర్యము మరి ఏమీలేదు.

ఇశ్రాయేలు ప్రజలు దేవుని నమ్మలేదు. ఐగుప్తు దాస్యము నుండి విడిపించి పాలు తేనెలు ప్రవహించే కనాను దేశములో ప్రవేశింపజేస్తాడనే విశ్వాసము వారిలో లేదు. దేవుడు ఎఱ్ఱసముద్రమును పాయలుగాజేసి ఆరిన నేలను నడిపించాడు. పగలు మేఘస్తంభముగా రాత్రి అగ్నిస్తంభముగా ఉన్నాడు. వారి ప్రయాణములో చెప్పులు అరిగిపోలేదు వారి వస్త్రములు పాతగిలలేదు. పరలోకము నుండి మన్నాను కురిపించాడు. బండనుండి నీళ్లనిచ్చాడు. యొర్దానును దాటించాడు. వారికి మాంసాపేక్ష కలిగినప్పుడు పూరేళ్లను కురిపించాడు. ఇశ్రాయేలు ప్రజలు దేవుడు చేసే మేలులన్నిటిని అనుభవించారు. అయినను వారికి దేవునియందు విశ్వాసములేదు. వారు తమ అవిశ్వాసముచేత వాగ్దాన దేశమును స్వతంత్రించుకోలేదు (హెబ్రీ 3:12–19). కావున విశ్వాసము కలిగియుండాలి. విశ్వాసమనునది ఎంతో ప్రాముఖ్యమైనది.

***'మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు కానియెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా?' 2కొరింథీ. 13:5***

యేసుక్రీస్తు ద్వారానే మనము జీవించుచున్నాము. ఆయనయందు ఉనికి కలిగియున్నాము. మనలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు కాబట్టి దుష్టుని జయించగలుగుతున్నాము. మనలో ఉన్న విశ్వాసము ద్వారానే అన్నిటిని జయించగలుగుతున్నాము. ఈ లోకమును జయించే విజయము మన విశ్వాసమే.

***'అందుకు యేసు – విశ్వాసములేని మూర్ఖతరములారా, మీతో నేనెంతకాలము ఉందును? ఎంతవరకు మిమ్మును సహింతును? వానిని నాయొద్దకు తీసుకొనిరండని చెప్పెను. అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలిపోయెను; ఆ గడియనుండి ఆ చిన్నవాడు స్వస్థతనొందెను. తరువాత శిష్యులు ఏకాంతముగా యేసునొద్దకు వచ్చి – మేమెందుచేత దానిని వెళ్లగొట్టలేకపోతిమని అడిగిరి. అందుకాయన – మీ అల్ప విశ్వాసముచేతనే; మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి – ఇక్కడనుండి అక్కడకి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనెను.' – మత్తయి 17:17–21.***

నీలో విశ్వాసము లేకుంటే దేవునికి కోపము వస్తుంది. ప్రభువు శిష్యులను చూచి విశ్వాసము లేని మూర్ఖతరము వారలారా అని గద్దించాడు. దేవుడు మన విశ్వాసమును ప్రశంసిస్తాడు. నీలోని విశ్వాసము చూచి ఆయన ఆనందిస్తాడు. కనాను స్త్రీ విశ్వాసమును చూచి అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్టే నీకు అవునుగాక అంటాడు. శతాధిపతి విశ్వాసమును చూచి ఇశ్రాయేలీయులలో ఇంత గొప్ప విశ్వాసమును నేను కనుగొనలేదు అంటాడు. దేవునియందు విశ్వాసముంచినప్పుడు నీకు అసాధ్యమైనది ఏదియునుండదు.

***'విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము' – రోమా 14:23***

నీలో అవిశ్వాసముంటే, దేవునిపై అనుమానముంటే అది పాపము. ఇశ్రాయేలు ప్రజలు దేవుని కార్యములు చూస్తూనే, దేవుని శక్తిని అనుభవిస్తూనే దేవుడు ఇది చేయగలడా? అంటూ అవిశ్వాసముతో సణిగారు. కొందరు భవిష్యత్తును గూర్చి భయపడుతుంటారు. నా భర్త నన్ను వదలివెళ్లిపోతాడేమో నా కుటుంబము పాడయిపోతుందేమో, నా పిల్లలు చెల్లాచెదురైపోతారేమో అని భయపడుతుంటారు. నీవు దేనికి భయపడితే అదే నీకు సంభవిస్తుంది.

***'భక్తిహీనుడు దేనికి భయపడునో అదే వానిమీదికి వచ్చును.' – సామెతలు 10:24***

నీకు క్యాన్సర్ వస్తుందేమో అని భయపడితే నిజముగానే వస్తుంది. నీభర్తకు యాక్సిడెంట్ అవుతుందేమో అని భయపడితే నిజముగానే వస్తుంది. నీ భర్తకు యాక్సిడెంట్ అవుతుందేమో అని భయపడితే యాక్సిడెంట్ అవుతుంది. నీవు దేనికి బహుగా బయపడితే అదే నీకు సంభవిస్తుంది. నీలో అవిశ్వాసమున్నప్పుడే భయము కలుగుతుంది. దేవునియందు నమ్మికయుంచేవారు సురక్షితముగా ఉంటారు. కీడు కలుగుతుందనే భయము వారికి ఉండదు. ఎందుకంటే వారు దేవునియందు విశ్వాసము కలిగియున్నారు. కాబట్టి నీలోనున్న అవిశ్వాసము, అనుమానము, భయము, అపనమ్మకములన్నిటిని దేవుని దహించు అగ్నిలో కాల్చివేయుమని ప్రార్థించాలి. సర్వశక్తిగల దేవునియందు అన్నిటిని సాధ్యపరచే శక్తిగల దేవునియందు ప్రగాఢమైన విశ్వాసము కలిగియుండాలి.

దేవుడు నా కుటుంబమును ఆశీర్వదిస్తాడు; నా పిల్లలను రక్షిస్తాడు. నా కుటుంబమును సేవలో వాడుకుంటాడు అని విశ్వాసపు మాటలు, నీ నోటినుండి రావాలి. నీలో కలిగే ప్రతి అవిశ్వాసమును యేసునామములో బంధించాలి. పరలోకములో భూలోకములో సర్వాధికారము గలిగిన ప్రభువు తనయందు విశ్వాసముంచినవారికి బంధించే అధికారమిచ్చాడు. కావున నీవు ఏ విషయమునకు భయపడక సర్వాధికారియైన దేవునియందు విశ్వాసముంచాలి.

దోనెలో శిష్యులు ప్రయాణిస్తున్నప్పుడు తుఫానును గాలిని అలలను చూచి భయపడుతుంటారు. ప్రభువు వారితోనే దోనెలో ఉన్నాడు. ప్రభువు ఉన్న దోనె మునిగిపోదనే విశ్వాసము వారికి లేదు. దోనె అమరమున తలవాల్చి నిద్రిస్తున్న ప్రభువును లేపి – బోధకుడా మేము నశించిపోతున్నాము నీకు చింతలేదా? అని అంటారు.

***'అప్పుడాయన – మీరెందుకు భయపడుచున్నారు? మీరింకను నమ్మికలేక యున్నారా? అని వారితో చెప్పెను. వారు మిక్కిలి భయపడి – ఈయన ఎవరో, గాలియు సముద్రమును ఈయనకు లోబడుచున్నవని యొకనితో ఒకడు చెప్పుకొనిరి.' – మార్కు 4:40,41***

పేతురుకు విశ్వాసమున్నదిగాని సంపూర్ణముగా లేదు. ప్రభువు నీళ్లమీద నడవడము చూచి ప్రభువా నీవే అయితే నేను కూడ నడుస్తానని అంటాడు. ప్రభువు రమ్మనగానే నీళ్లమీద నడిచాడు. ప్రభువును చూచినంత మట్టుకు నీళ్లమీద నడిచాడు గాని చుట్టూవున్న గాలిని చూచి భయపడి మునిగిపోతుంటే ప్రభువా, నన్ను రక్షించుమని కేకలు వేస్తాడు. వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని రక్షించి – అల్పవిశ్వాసీ ఎందుకు సందేహపడితివని అంటాడు. కాబట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడైన యేసువైపుకు చూస్తు ముందుకు సాగిపోవాలి. సమస్యల తట్టు చూస్తే ఓడిపోతాము.

***'పేతురు దోనెదిగి యేసునొద్దకు వెళ్లుటకు నీళ్లమీద నడచెనుగాని గాలిని చూచి భయపడి మునిగిపోసాగి – ప్రభువా, నన్ను రక్షించుమని కేకలువేసెను. వెంటనే యేసు చెయ్యిచాపి అతని పట్టుకొని – అల్పవిశ్వాసీ, యెందుకు సందేహపడితివని అతనితో చెప్పెను.' – మత్తయి 14:29,30***

మనకు ఏమి కావాలి? ఎప్పుడు కావాలి అనేది ఆయనకు తెలుసు. అది ఆలస్యముగా రాదు; ముందుగా రాదు. ఏ సమయమునకు అవసరమో ఆ సమయమునకే ఇస్తాడు. ఆయన సమయము ఖచ్చితమైనది. దేవుడు తగిన సమయములో నీకు సమయోచితముగా సహాయమందిస్తాడు. కాబట్టి దేనిని గూర్చి చింతించకూడదు.

***'నేడుండి రేపు పొయ్యిలో వేయబడు అడవి గడ్డిని దేవుడీలాగు అలంకరించినయెడల, అల్ప విశ్వాసులారా, మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయును గదా.' – మత్తయి 6:30***

విశ్వాసులు దేనిని గూర్చి చింతించకుండ సమస్తము ధారాళముగా అనుగ్రహించే దేవునియందే విశ్వాసముంచాలి. ఆయన మనకు సరిపోయినవాడు. ఏమి తిందుమో? ఏమి త్రాగుదుమో? ఏమి ధరించుకొందుమో? అని దేవుని బిడ్డలు చింతించకూడదు. ఇవన్నియు మనకు కావలసియున్నవని దేవునికి తెలుసు. అన్యజనులు వీటన్నిటి విషయమై విచారిస్తారు. కాబట్టి నీలోనున్న అవిశ్వాసము తొలగించుకోవాలి.

***'యేసు అది యెరిగి – అల్పవిశ్వాసులారా మనయొద్ద రొట్టెలు లేవని మీలో మీరెందుకు ఆలోచించుకొనుచున్నారు? మీరింకను గ్రహింపలేదా? అయిదు రొట్టెలు అయిదువేలమందికి పంచిపెట్టినప్పుడు ఎన్ని గంపెళ్లు ఎత్తితిరో అదియైనను ఏడు రొట్టెలు నాలుగు వేలమందికి పంచిపెట్టినప్పుడు ఎన్ని గంపెళ్లు ఎత్తితిరో అదియైనను మీకు జ్ఞాపకములేదా?' – మత్తయి 16:8–10***


నీలో అవిశ్వాసము కలుగగానే అనుమానము కలవారము రాగానే వెంటనే గతకాలములో దేవుడు నీ జీవితములో చేసిన మేలులన్నీ జ్ఞాపకము చేసికోవాలి. అప్పుడు విశ్వాసముతో నింపబడతావు. విశ్వాసము అనే వరము ప్రార్థించి దేవుని యొద్దనుండి పొందాలి. ఒక్కొక్కరి విశ్వాస పరిమాణము చొప్పున దేవుడు తన కృపావరములు పంచి ఇస్తాడు. దేవుని వాక్యము వినుట వలన నీలో విశ్వాసము కలుగుతుంది. నీవు ప్రభువునందు విశ్వాసము కలిగియుంటే నీవును నీ ఇంటివారందరును రక్షింపబడతారు.

పౌలు, సీలలు చెరసాలలో సంకెళ్లతో ఉండికూడా దేవుని పాటలు పాడి స్తుతించినప్పుడు మహా భూకంపము కలుగుతుంది. చెరసాల తలుపులు తెరుచుకుంటాయి. వారి బంధకాలు ఊడిపోయి స్వతంత్రులౌతారు. అది చూచిన చెరసాల అధిపతి మిక్కిలి భయపడి అయ్యలారా, రక్షణపొందుటకు నేను ఏమి చేయాలి అని పౌలు, సీలలను అడుగుతాడు.

***'అందుకు వారు – ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని చెప్పి అతనికిని అతని ఇంటనున్న వారికందరికిని దేవుని వాక్యము బోధించిరి. ... వెంటనే అతడును అతని ఇంటివారందరును బాప్తిస్మము పొందిరి.' – అపొ.కా. 16:31,33***

నీవు దేవుని నమ్మినయెడల ఆయన మహిమను చూడగలవు. ఆయన ఎంతైనా నమ్మదగిన దేవుడు. నీకు ఏమి కావాలన్నా ఇస్తాడు. ఆరోగ్యము, ఐశ్వర్యము, రక్షణ, ఆశీర్వాదము ఏదైనా ఆయన ఇవ్వగలడు. తనయందు విశ్వాసముంచిన వారియెడల ఏదైనా ఎంతైనా చేయగల సమర్థుడు. ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదు. కాబట్టి నీ హృదయములోనున్న అవిశ్వాసమును తొలగించుకొని సంపూర్ణమైన విశ్వాసము పొందాలి. మన విశ్వాసము ద్వారా దేవుని ఘనపరచాలి.

## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!



**పరిశుద్ధాత్మున్ని 'పావు రము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో - "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం - బ్రదర్ వైకెయార్**

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

## విశాఖపట్నం జిల్లా యలమంచిలి బాప్టిస్ట్ చర్చ్‌లో జరిగిన

# ఉత్తర సర్కారుల బాప్టిస్ట్ సంఘముల సాంవత్సరిక 63వ, మహాసభ








మహా సభలో ప్రసంగించిన రెవ.డా.ఇ.సువార్త రాజు, రెవ.డా.డి.ఎస్.వి.ఎస్.కుమార్, రెవ.ఆకుమర్తి సామ్యూల్, సిబిసియన్‌సి.. రెవ.వి.విజయ్‌కుమార్, టిడియస్ కుమార్, ఎ.డి.కె.జాన్

## మహాసభ చిత్రమాలిక






### 62వ, మహాసభల్లో కొత్తగా ఎన్నికైన ఎగ్జిక్యూటివ్ & ఫైనాన్స్ బోర్డ్ (పి&ఎఫ్) 2014-18 కార్యవర్గం!

| | |
|---|---|
| ప్రెసిడెంట్ | : రెవ.వి.విజయ్ కుమార్ |
| వైస్ ప్రెసిడెంట | : శ్రీమతి వై.సుభద్ర |
| సెక్రటరీ | : ఎ.డి.కె.జాన్ |
| రికార్డింగ్ సెక్రటరీ | : తాడి ఐజక్ |
| ట్రెజరర్, జనరల్ ఫండ్ | : జి.హెరాల్డ్ విలియమ్స్ |
| ట్రెజరర్, పెన్సన్ ఫండ్ | : రెవ.జి.నోవాహు రాజు |
| ఛైర్మన్, ట్రస్ట్ అసోసియేషన్ | : టి.డి.ఎస్.కుమార్ |
| సెక్రటరీ, ట్రస్ట్ అసోసియేషన్ | : హెచ్.ఎస్.ఎస్.పాల్ |
| ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ ఇవాంజిలిజమ్ | : రెవ.ఎ.ఎస్.జె.డి.వి.ప్రసన్న కుమార్ |
| వైస్ ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ ఇవాంజిలిజమ్ | : శ్రీమతి ఆర్.సావిత్రి |
| సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ ఇవాంజిలిజమ్ | : రెవ.ఎల్.చిత్రసేన్ |
| ఛైర్మన్, క్రిస్టియన్ ట్రైనింగ్ | : రెవ.డి.జి.స్వరూప్ బాబు |
| సెక్రటరీ, క్రిస్టియన్ ట్రైనింగ్ | : వై.జీవన్ రావు |
| ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ మిషన్స్ | : ఆర్.చిట్టిబాబు |
| సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ మిషన్స్ | : కె.సామ్యూల్ |
| ఛైర్మన్, బోర్డ్ ఆఫ్ అల్లోకేషన్ | : టి.మోజెస్ |
| సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ అల్లోకేషన్ | : ఎ.జోషి పాల్ |
| ఎలక్టెడ్ మెంబర్ | : కె.కృపారావు |
| ఎలక్టెడ్ మెంబర్ | : కె.విజయ కుమారి |
| ఎలక్టెడ్ మెంబర్ | : జి.విజయ భాస్కర్ |
| ఎలక్టెడ్ మెంబర్ | : జి.సాలొమోన్ రాజు |
| ఎలక్టెడ్ మెంబర్ | : కె.పాల్ దేవప్రసాద్ |
| ఎలక్టెడ్ మెంబర్ | : ఎస్.నానాజి |
| ఎలక్టెడ్ మెంబర్ | : రెవ.డా.మీరా యేసుదాస్ |

గాజువాక, విశాఖపట్నం

# మన్నా చర్చ్‌లో నూతన సంవత్సర ఆరాధన



వాక్యమందిస్తున్న బిషప్ పి.పీటర్ దంపతులు

గాజువాకలోనున్న మన్నా చర్చ్‌లో డిసెంబర్ 31 రాత్రి మరియు జనవరి 1వ, తేదీ నూతన సంవత్సర ఆరాధనలు ఘనంగా జరిపారు బిషప్ పి.పీటర్ దంపతులు. విశ్వాసులు వేలాదిగా పాల్గొని దేవుని వాక్యం విన్నారు. నూతన సంవత్సర ఆనందాల్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు.. ఒకరికి ఒకరు శుభములు తెలుపుకున్నారు. తదనంతరం అందరికి ప్రేమవిందు ఏర్పాటు చేసారు బిషప్ పి.పీటర్ దంపతులు.





బిషప్ పి.పీటర్ దంపతులు



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.